కాళేశ్వరాలయంలో మహా కుంభాభిషేకం

శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

ఆలయ గోపురానికి మహాకుంభాభిషేకం చేస్తున్న పండితులు

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవ రి 9 : మండలంలోని త్రివేణి సంగ తమం, దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళే శ్వర ముక్తేశ్వర స్వామి ఆల యంలో మహా కుంభాభిషేక మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 42ఏళ్ల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు ఆలయం వేదికైంది. గంగా, యమునా, సరస్వతి సంగమ మైన ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషే కం జరుగడంపై భక్తులు ఆనందం వ్య క్తం చేశారు. ఉదయం 10:42గంటలకు ఈ మహా ఘట్టానికి రుత్విక్కులు శ్రీకా రం చుట్టారు. వేద పండితులు మంత్రో చ్ఛారణ మధ్య శృంగేరి పీఠానికి సంబం ధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదా నంద సరస్వతితో మహోత్సవం నిర్వ హించారు. మూడు రోజుల పాటు జరిగి న క్రతువులో మూడో రోజు విశేష పూ జా కార్యక్రమాలు చేపట్టారు. స్వామి వారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషే కం చేశారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభా కర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు హాజరై పూజలు చేశా రు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామ య్యర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిర ణ్‌ఖరే, కాటారం సబ్‌కలెక్టర్ మయాం క్‌సింగ్, ఈవో మహేశ్, సూపరింటెం డెంట్ బుర్రి శ్రీనివాస్, అధికారులు పా ల్గొన్నారు. కాగా, మూడు రోజులపాటు మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజ యవంతంగా నిర్వహించడంపై కలెక్టర్ రాహుల్‌శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవాలకు సహకరించిన అన్నిశాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మంగపేట, ఫిబ్రవరి 9 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన కమలాపురానికి చెందిన యువకుడు సయ్యద్ గౌసోద్దీన్(22) హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గౌసోద్దీన్ డిగ్రీ వరకు చదువుకొని జీవనోపాధి కోసం టాటా ఏస్ ట్రాలీ నడుపుకుంటున్నాడు. గత నెల 16న రాత్రి మిర్చి బస్తాలు వేసుకొని మార్కెట్‌కు వెళ్తున్న క్రమంలో మధ్యలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టగా గౌసోద్దీన్ రెండు కాళ్లు విరిగి, తలతోపాటుపలు చోట్ల గాయా లయ్యాయి. వెంటనే, క్షతగాత్రున్ని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అందిస్తుండగా ఆదివారం మృతి చెందాడు. కాగా, గౌసోద్దీన్ మృతితో గ్రామంలో విషాదం అలుముకున్నది.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మంగపేట, ఫిబ్రవరి 9 : ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆది వారం గౌరారం వాగు వద్ద చోటు చేసుకుంది. ఎస్సై టీవీఆర్ సూరి కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన కోడెం సురేశ్(45)కు ఏటూరునాగారానికి చెందిన రేణుకతో 20ఏళ్ల క్రితం వివాహం జరిగింది. సొంత ఇల్లు లేక పోవడంతో అత్తగారి ఇంటివద్ద ఏటూరునాగారంలోనే ఉంటున్నాడు. అయితే, సురేశ్‌కు మద్యం అలవాటుతో ఆరోగ్యం క్షీణించింది. రెండు నెలలకోసారి మంగపేటలోని తన అక్క వాళ్ల ఇంటికి వస్తుండేవాడు. మూడు నెలల క్రితం భార్యతో గొడవపడి మంగపేటకు వచ్చాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై ఆదివారం ఉదయం సమీపంలోని గౌరారం వాగుపై నిర్మించిన కొత్త బ్రిడ్జి సిమెంట్ రైలింగ్ పిల్లరుకు చీరెతో ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరువులో పడి ఒకరి మృతి

మహదేవపూర్,ఫిబ్రవరి 9 : చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని ఎర్ర చెరువు వద్ద జరిగింది. ఆదివారం ఎస్సై కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి గ్రామానికి చెందిన మేడం నాగేం దర్(46) తాగిన మైకంలో మండల కేంద్రం లోని ఎర్ర చెరువు వద్ద బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. మృతుడి భార్య మేడం అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నేటి ప్రజావాణి రద్దు

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, ఫిబ్రవరి 9 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల కలెక్టరేట్లలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్ర మాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయా జిల్లాల కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. శాసన మండలి ఎన్నికల ప్రవ ర్తనా నియమావళి అమలులో ఉండడంతో జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్ని కలు పూర్తయిన అనంతరం యథావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సమరానికి గులాబీ శ్రేణులు సై

- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం
- మాజీ ఎమ్మెల్యే గండ్ర, జిల్లా అధ్యక్షురాలు జ్యోతి స్పెషల్ ఫోకస్
- మండలాల వారీగా సన్నాహక సమావేశాలు
- కార్యకర్తల్లో నూతనోత్సాహం
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి

జయశంకర్ భూపాలపల్లి. ఫిబ్రవరి 9(నమస్తే తెలం గాణ) : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొ నేందుకు గులాబీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఎన్ని కలపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రతి కార్యకర్తతో మే మున్నామంటూ వెన్నుతట్టి ముందుకు సాగుతున్నారు. దీంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, సన్నా హక సమావేశాల్లో ప్రతి నాయకుడు, కార్యకర్తతో గండ్ర దంపతులు ప్రత్యేకంగా మాట్లాడుతుండడంతో శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇ ప్పటికే మొగుళ్లపల్లి మండల కార్యకర్తల సమావేశం పూర్తి కాగా శనివారం చిట్యాల మండల నాయకులు, కార్యక ర్తల సమావేశం జరిగింది. సోమవారం భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి, గణ పురం మండలాల కార్యకర్తల సమావేశం జరుగనుంది. అలాగే, మిగిలిన మండలాల ముఖ్య కార్యకర్తల సమావే శాల నిర్వహణకు ప్లాన్ చేస్తున్నారు. అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొనడంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పనితీరును ప్రజల్లో ఎండగట్టేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రభుత్వంపై వ్యతిరేకతే ఎజెండా

ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్ప డిన వ్యతిరేకతే ఎజెండాగా బీఆర్ఎస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మరిచి, ఉన్న పథకా లను, రైతులకు కల్పాతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పక్కకు పెట్టడం, ఆరు గ్యారెంటీలతోపాటు ఇచ్చిన హామీ ల్లో ఒక్క ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ హామీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో ప్రజలు ప్రభుత్వ పని తీరుపై మండిపడుతున్నారు. రైతులు సాగునీటికి తండ్లా డుతున్నారు. కాగా, పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించేలా పనిచేయాలని, అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ధైర్యంగా పోటీచేసి అధికార పార్టీ నాయకులను ఎదుర్కో వాలని, రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భరోసా ఇస్తున్నారు. పార్టీ మారినొళ్లు మనం గెలిచాక మళ్లీ వచ్చి పార్టీలో చేరి ముందు వరుసలో ఉంటారని సందేహపడ వద్దన్నారు. అలాంటి వారికి మళ్లీ పార్టీలో స్థానం ఉండ దని గండ్ర దంపతులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉం టుందన్నారు.ఇప్పటికే మొగుళ్లపల్లి మండల ముఖ్య కార్య కర్తల సమావేశం పరకాలలో నిర్వహించగా నేడు భూపా లపల్లిలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఉదయం భూపాలపల్లి మండల, మధ్యాహ్నం గణపురం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు. అలా గే, టేకుమట్ల, రేగొండ, శాయంపేట కార్యకర్తల సమావే శాలు సైతం నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.

నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిట్ట సురేశ్

చిట్యాల, ఫిబ్రవరి 9 : బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరుమ లాపూర్ గ్రామానికి చెందిన పిట్ట సురేశ్‌ను జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాగా తనపై నమ్మకంతో పదవిలో నియమిం చినందుకు గండ్ర దంపతులకు సురేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు టొటం నవీన్, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, నోముల నాగరాజు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 9 : జయశంకర్ భూపాలపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పార్టీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ భూపాలపల్లి మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, యూత్, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

డబ్ల్యూసీఆర్ జిల్లా వైస్ చైర్మన్‌గా గుండాల సునీల్‌చంద్ర

సునీల్‌చంద్రకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 9 : వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైస్ చైర్మన్‌గా గుండాల సునీల్ చంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ చైర్మన్ డాక్టర్ నల మాస శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొం డలో ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైస్‌చైర్మన్ గుండాల సునీల్ చంద్రకు నియామక పత్రం అందజేశారు.

చదువు జీవితాంతం నీడలా ఉంటుంది

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

స్కాలర్‌షిప్‌ల పొందిన విద్యార్థులతో మంత్రి సీతక్క

ములుగురూరల్, ఫిబ్రవరి 9 : చదు వుకుంటే ఎవరు ఉన్నా లేకున్నా జీవి తాంతం నీడలా ఉంటుందని రాష్ట్ర పం చాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధన సరి అనసూయ సీతక్క అన్నారు. ఆది వారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 180 మంది నిరుపేద బెస్ట్ విద్యార్థులకు ములుగు జిల్లా కేంద్రం లోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మలబార్ గో ల్డ్, డైమండ్స్ వరంగల్ షోరూమ్ వారి ఆధ్వ ర్యంలో రూ.10వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ముఖ్యఅతిథులుగా మంత్రి సీతక్క, కలెక్టర్ టీఎస్ దివాకర హాజరై మాట్లా డారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులను చదువులో ప్రోత్సహించేందుకు మలబార్ ట్ర స్ట్ వారు ముందుకురావడం అభినందనీయ మన్నారు. కష్టపడి చదివితే మరొకరికి సాయం చేసేలా ఎదగవచ్చన్నారు. మలబార్ మార్కె టింగ్ హెడ్ రాకేశ్, జోనల్ హెడ్ శ్యానిబ్‌లు మాట్లాడుతూ మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ, దాతృత్వ కార్యక్రమా లు చేపడుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 21వేల మంది బాలికల విద్యకు మద్దతుగా రూ.16కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణలో 3,900 మంది బాలికల విద్యకు రూ.3.14కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నా రు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

ఆంధ్రా యూనివర్సిటీ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న మంత్రి

గోవిందరావుపేట, ఫిబ్రవరి 9 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మండల కేంద్రంలో అరుణోదయ యూత్ క్లబ్ క్రీడా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు కొత్త పల్లి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆం ధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బాల్ బ్యాడ్మింటన్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆదివారం మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామానికి చెందిన వారు జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా కారులుగా గుర్తింపు పొందారన్నారు. రెండు రోజులపాటు పోటీలు జరుగగా ఫైనల్‌లో ఆంధ్రాయూనివర్సిటీ జట్టు, కాకినాడ జట్ల మ ధ్య హోరాహోరీ పోటీ జరిగింది. ప్రథ మ స్థానంలో ఆంధ్రా యూనివర్సిటీ జట్టు నిలిచింది. విజేత జట్టుకు కప్పుతోపాటు రూ.12వేల నగదు, 2వ స్థానంలో నిలిచిన కాకినాడ జట్టుకు రూ.9వేలు, కప్పు, 3వ స్థానంలో నిలిచిన ఎలమంచిలి(విశాఖప ట్నం)జట్టుకు రూ.6 వేలు, కప్పు, 4వ స్థా నంలో నిలిచిన గోవిందరావుపేట జట్టుకు రూ.3వేల నగదుతోపాటు కప్పును అందజే శారు. అనంతరం క్రీడానిర్వాహణ కమిటీ అ ధ్యక్షుడు ప్రసాద్‌రావును సత్కరించారు. కార్య క్రమంలో పైడిపాల అశోక్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రాఘవేంద్రరావు, యుగేందర్, గోపి, శ్యాంప్రసాద్, వెంకటకృష్ణ, పీడీలు గణ పతిరెడ్డి, నర్సింహులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రావు, వాలీబాల్ క్రీడాకారుడు పాల డుగు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నిర్లక్ష్యం..!

ఏడాది గడిచినా పూర్తి కాని పనులు

అసంపూర్తిగా ఉన్న రోడ్డు

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 9 : రోడ్డు పనుల్లో అధికారుల నిర్లక్ష్యం ప్రయాణి కులకు శాపంగా మారింది. వెంకటాపురం మండలం నుంచి వాజేడు మండలానికి వెళ్లే మార్గంలో ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో 10.5కిలోమీటర్ల పరిధి రోడ్డు కోసం సుమారు రూ.4కోట్లు మంజూరయ్యాయి. మూ డు బిల్లులుగా విభజించి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించగా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఏడాది నుంచి పనులు అసంపూర్తిగా సాగుతుండడంతో ప్ర యాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. సదరు కాంట్రాక్టర్ పాత రోడ్డు 0ను తొలగించి మొరం పోసి రోడ్డుపై ఉన్న గుంతలను నామమాత్రంగా పూడ్చాడు. మెటల్ పరిచి రోడ్డు పనులు ఆపడంతో దుమ్ము లేస్తోంది. దీంతో ప్రయాణికులు, స్థాని కులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

సిద్ధమవుతున్న కంటెయినర్ ఉపకేంద్రం

ఐలాపూర్‌లో ఏర్పాటవుతున్న కంటెయినర్ ఉపకేంద్రం

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 9 : మండ లంలోని ఐలాపూర్ గ్రామంలో వైద్య, ఆరో గ్యశాఖ ఏర్పాటు చేస్తున్న కంటెయినర్ ఉప కేంద్రం పనులు జరుగుతున్నాయి. వైద్య శాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.8.50ల క్షలు కేటాయించి, నాలుగు బెడ్లు, బాత్రూ మ్ ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం పను లు చివరి దశకు చేరుకున్నాయి. అయితే, ఎన్నికల కోడ్ అమలుతో ఈ నెల 12న గ్రామంలో జరిగే జాతరకు ప్రారంభోత్సవం ఉండదనే సమాచారం వినిపిస్తోంది. కంటెయి నర్ ఉపకేంద్రం ఏర్పాటవుతున్నా మండల పీహెచ్‌సీ వైద్యులకు పూర్తి సమాచారం అంద లేదని తెలిసింది. గ్రామంలో సమ్మక్క-సారల మ్మల జాతర సమీపిస్తుండడంతో ఇక్కడకు వచ్చే భక్తులకు 24 గంటలు వైద్య సేవలను అందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

రోడ్డు పనులు పూర్తి చేయాలంటున్న రాంనగర్ వాసి ముకేశ్

గోవిందరావుపేట, ఫిబ్రవరి 9 : మండలంలోని గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పసులాది ముకేశ్ అన్నారు. మండలంలోని రాంనగర్ గ్రామస్తులతో కలిసి ఆయన మాట్లాడారు. దుప్పిల్లగూడెం నుంచి రాంనగర్ వరకు నూతనంగా చేపట్టిన బీటీ రోడ్డు పనుల్లో కాం ట్రాక్టర్ కేవలం కంకరపోసి వదిలేశాడని ఆరోపిం చారు. రెండు నెలల నుంచి దుమ్ముతో ఇబ్బందులు పడు తున్నామన్నారు. లక్నవరం రహదారిలో కూడా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. దుమ్ము లేవ కుండా చర్యలు తీసుకోవాలని పీఆర్ ఈఈకి విన్నవిం చినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అన్ని బీటీ రోడ్డు పనులు పూర్తయ్యేలా చూడాలని, లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట సునీల్, సాయికృష్ణ, చందు, సమ్మయ్య, శ్రీకాంత్, రాంబాబు తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ఆరుగురిపై కేసు నమోదు

చిట్యాల, ఫిబ్రవరి 9 : పేకాట స్థావరంపై దాడి చేసి, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావ ణ్‌కుమార్ తెలిపారు. మండలం లోని నవాబుపేట శివారులో పేకా డుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో రాజేశ్, రమేశ్, ఈసంపల్లి రాజేశ్వరావు, ఈసంపల్లి కుమార్, నరేశ్, చెక్క సాంబయ్యను అదుపు లోకి తీసుకుని, వారి నుంచి రూ.8750 స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్సై వివరించారు.

మహాసభను విజయవంతం చేయాలి

ములుగురూరల్, ఫిబ్రవరి 9 : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభను విజ యవంతం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో 12న ఈ సభ జరుగుతుందని, ముఖ్యఅతి థిగా రాష్ట్ర కార్యదర్శి పాశం పద్మ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. రైతులు భారీగా హాజరు కావాలని ఆయన కోరారు.

నేటి నుంచి యోగా, ధ్యాన శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న శ్రీరామంద్ర మిషన్ ప్రతినిధులు

కాటారం, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలోని అ య్యప్ప దేవాలయం ఆవ రణలోని ఫంక్షన్ హాల్‌లో సోమవారం నుంచి ఉచిత యోగా, ధ్యాన శిక్షణ తర గతులు నిర్వహించను న్నట్లు శ్రీరామంద్ర మిషన్ జిల్లా కోఆర్డినేటర్ చెరుకుపల్లి రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతులను 15ఏళ్లు పైబడిన వారు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సెంటర్ కోఆర్డినేటర్ చెరుకుపల్లి మాధవి, నోడల్ కోఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్, సాధకులు మాధ వరెడ్డి, విష్ణు, నాగరాజు, సమ్మయ్య, రమాదేవి, స్రవంతి పాల్గొన్నారు.

ప్రజలను పరేషాన్ చేస్తున్న ప్రభుత్వం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 9 : ఆరు గ్యారెం టీలు, 420 హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రగల్భాలు పలుకుతూ ప్రజలను పరేషాన్ చేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలుగురి తిరుపతిరావు అన్నారు. మండ లంలోని అకినపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ జడ్పీటీపీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడారి రమేశ్, జిల్లా నాయకుడు బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్య కర్తలు సమష్టిగా పనిచేసి అత్యధిక స్థానా ల్లో గెలుపొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పిన ప్రభుత్వం, మళ్లీ మీ సేవ కేంద్రాల్లో దర ఖాస్తులు చేసుకోవాలని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. గ్రామసభల్లో ఇచ్చిన దరఖా స్తులు ఎటు వెళ్లాయన్నారు. సన్న వడ్లకు ఇస్తానన్న బోనస్ ఇంత వరకు పూర్తి స్థాయిలో రాలేదన్నారు. పథకాల పేరుతో హడావిడి తప్ప వాటిని అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ లను తొలగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కష్టాలను తెచ్చిందన్నారు. కరెంట్ కష్టాలు మళ్లీ మొదలయ్యాయన్నారు. గతంలో మంజూరైన పనులకే తిరిగి శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బైర వని లవన్న, సొసైటీ డైరెక్టర్ మెట్టు వెంక టస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలా వేణి శ్రీనివాస్, నాయకులు సప్పిడి సంపత్, సరిగొమ్ముల రాజు, సరిగొమ్ముల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై ప్రజాగ్రహం..

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కలు మొత్తం తప్పుల తడకగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. కావాలనే బీసీల సంఖ్య తగ్గించి చూపారని, ఇందులో ప్రభుత్వ కుట్ర ఉందని అంటున్నారు. ఈ క్రమంలో పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి..

బీసీలకు న్యాయం చేయాలి..

మహదేవపూర్ : బీసీ కుల గణన తప్పుల తడ కగా ఉంది. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకా రం 1.40కోట్ల బీసీలు ఉండగా, కుల గణనలో కేవ లం 1.12 కో ట్లుగా తేల్చడం ఆశ్చర్యంగా ఉంది. గతంలో కంటే ప్రస్తుతం బీసీల సంఖ్య పెరిగే అవ కాశమున్నా.. దాన్ని తగ్గించి లెక్కల్లో చూపించడం దారుణం. దీంతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుంది. దేశంల